క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యం..

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

కల్వకుర్తి రూరల్, మార్చి 26: క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయాలని డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణం లోని ప్రభుత్వ దవా ఖానా ఆవరణలో నాట్కోఫార్మా ఆధ్వ ర్యంలో క్షయవ్యాధి గ్రస్తులకు న్యూట్రిషియన్ కిట్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతి థిగా హాజరై క్షయవ్యా ధిగ్రస్తులకు కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాట్కో ఫార్మా వంద రోజుల పాటు సర్వే నిర్వ హించి డివిజన్ పరి ధిలో క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి మెడి సిన్, కిట్‌లను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పొల్యూ షన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు బాలాజీసింగ్, సూప రింటెండెంట్ శివరాం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

కొల్లాపూర్ రూరల్, మార్చి 26: స్థానిక ప్రభుత్వ దవాఖానలో నాట్కో సంస్థ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్స్‌ను డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి వివిధ మండలాలకు చెందిన క్షయ వ్యాధి గ్రస్తులు 174మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతి థిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ప్రజలు అనారోగ్యానికి గురైన వారు ప్రభుత్వ దవాఖానలో టీబీ పరీక్షలు చేయిం చుకోవాలని కోరారు. అనంతరం నాట్కో సంస్థ వారు తయారు టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రి షన్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీహె చ్‌ఎంవో ఎం.వెంకట దాసు, డాక్టర్ రాజ శేఖర్, డాక్టర్ శ్రీని వాసులు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో న్యూట్రిషన్ కిట్స్ పంపిణీచేస్తున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వొద్దు

వెల్దండలో పరీక్షాకేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

కల్వకుర్తి రూరల్, మార్చి26: పదోతర గతి పరీక్షలను ఇన్వి జిలేటర్లు విధులు పక డ్బం దీగా నిర్వహించాలని డీఈవో రమేశ్‌కు మార్ సూచించారు. బుధవారం పట్టణం లోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి పరీక్ష విధానాన్ని పర్య వేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల లో పరీక్ష కేంద్రంలో130మందికిగా 129 మంది హాజరుకాగా ఒకరు గైర్హాజ రైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థు లను, సిబ్బందిని తనిఖీ చేసిన తర్వాత అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వ హించాలన్నారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో

వెల్దండ, మార్చి 26: పదోతరగతి పరీక్ష లకు హాజరయ్యే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మో డల్‌స్కూల్, బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్ నుంచి పరీక్ష సెట్ తరలింపును డీఈవో పరి శీలించారు. కార్య క్రమంలో ఎంఈవో చంద్రుడు ఉన్నారు.

25మంది విద్యార్థులు గైర్హాజరు..

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 26: జిల్లాలో పదోతరగతి విద్యార్థులకు బుధవా రం గణితం పరీక్ష నిర్వహించగా ప్రశాంత ంగా ముగిసిందని డీఈవో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 20మంది మండలాల్లో 60 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేశారని, ఇ ందులో మొత్తం 10,560మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 10,535మంది హాజరయ్యారని మరో 25మంది గణిత ప రీక్షకు గైర్హాజరైనట్లు డీఈవో తెలిపారు.

హైరిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించాలి

- ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ శిక్షకురాలు డాక్టర్ శిరీష

శిక్షణ ఇస్తున్న స్వచ్ఛంద సంస్థ డాక్టర్ శిరీష

అచ్చంపేట టౌన్, మార్చి 26: హైరిస్క్ ప్రెగ్నె న్సీలను గుర్తించాలని, ప్రతి గర్భిణి సుర క్షిత మాతృత్వం పొందేలా చర్యలు తీసు కోవాలని ఆర్మాన్ సచ్ఛంద సంస్థ శిక్ష కురాలు డాక్టర్ శిరీషా అన్నారు. బుధవా రం పట్టణంలోని ప్రాంతీయ దవా ఖానలో పదర, మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఏఎన్‌ఎంలకు పర్యవే క్షణ సిబ్బందికి ప్రొటోకాల్‌పై శిక్షణ నిర్వ హించి మాట్లాడారు.. ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ మాతశిశు మరణాలను తగ్గించాలనే ఉన్నత ఆశయంతో పనిచేస్తుందన్నారు. ప్రతి గర్భిణికి బరువు, ఎత్తు, రక్త పోటు, మధుమే హం, హిమో గ్లోబిన్ స్థాయిని ప్రాథమికంగా తెలుసు కోవాలని అన్నారు. గర్భవతులు అధిక రక్తపోటు, మధుమేహం, రక్త హీనత, గుర్రపు వాతం, రక్త స్రావం తదితర అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర శిక్ష కులు కార్తీక్ మాట్లాడుతూ.. గర్భిణుల ఆరోగ్య స్థితి, ఏమైనా అనుమానాలు ఉంటే నెం. 02250 323336కు వాట్సప్ ద్వారా మెసేజ్ పంపిస్తే వెంటనే వారి యొక్క సందే హాలను నివృత్తి చేస్తారని తెలిపారు. కార్య క్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సుధా కర్, పవన్, సందీప్ రావు, ఎంపీ హెచ్‌ఈ వోలు, పీహెచ్‌ఎస్ మంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అంకిత భావంతో సేవచేస్తే సమాజంలో గుర్తింపు..

పెంట్ల వెల్లి, మార్చి26: ప్రతి ఉద్యోగి త మ విధి నిర్వ హణలో అంకితభావంతో సేవ చేస్తే.. సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఆర్డీవో బన్సీలాల్ అన్నారు. స్థానిక తాసీ ల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐగా విధులు నిర్వ హిస్తున్న శివన్న గౌడ్ పదవీ విరమణ బుధవారం మండల కేంద్రంలోని ఓ పం క్షన్ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై శివన్న గౌడ్ దంప తులను శాలువాతో సత్కరిం చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. 33 సంవత్సరాలు సుదీర్ఘంగా విధు లు నిర్వ హించి సమాజంలో మంచి గుర్తిం పు తెచ్చుకున్న మహావ్యక్తి అని కొనియా డారు. కార్యక్రమంలో ఆయా మండలాల తాసీల్దార్లు జయసింహా, జేకే మోహన్, విష్ణువర్ధన్‌రావు, డీటీ రమేశ్‌నాయక్, రామ న్ గౌడ్, గోపాల్‌నా యుడు పాల్గొన్నారు.

క్రీడలు ఎంతో ముఖ్యం

బల్మూరు, మార్చి 26: క్రీడలు ఆరోగ్యా నికి ముఖ్యమని నాయకులు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని మహా దేవపూ ర్‌లో ఎంపీఎల్ పోటీలను వారు ప్రారంభిం చారు. ఈ పోటీల్లో మొత్తం 7జట్లు పా ల్గొన్నారు. 13రోజులపాటు పోటీలను నిర్వ హించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడలు ఆరోగ్యానికి, ఎంతో దోహద పడు తుందని వారు సూచించారు. కార్య క్ర మంలో రమేశ్‌రెడ్డి, తిరుపతి, శ్రీకాంత్, రమేశ్, ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభం చేస్తున్న నాయకులు

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.374 of 2024
Between
SHIRIRAM CHITS (INDIA) (P) L.T.D., BR.Mahabubnagar.
... Disputant
And
Vitalapuram Vidyullatha
...Opponents
Notice
5.Veerapaga ArunaW/o D.Suresh, aged 40 years, Occ: SGT UPS, Ram Nagar Colony, Nagarkurnool Dist.R/o H.No:6-24, Uyyalawada, Nagarkurnool Dist.
... Opponents
Claim for Recovery of Rs. 2,16,000/- (Rupees Two lakhs sixteen thousend only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **29-03-2005** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

ముమ్మరంగా సహాయ చర్యలు

అచ్చంపేట, మార్చి 26: నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద గల ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కు కున్న కార్మికులను రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. బుధవారం టన్నెల్ ఆఫీస్ వద్ద డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రత్యేకాధికారిగా నియామకమైన ఐఏఎస్ శివశంకర్‌తో సమీక్ష నిర్వహించారు. ఇద్దరి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించగా, మిగిలిన ఆరుగురి కోసం సహాయక చర్యలు వేగవంతం చేశారు.

మట్టిని తవ్వి కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి పంపిస్తున్నారు. సహాయక చర్యలకు అడ్డుగా మారిన టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషిన్) భాగాలను తొలగి స్తూ చర్యలు వేగవంతం చేస్తున్నారు. నిరంతరా యంగా వస్తున్న ఊటనీటిని 2.5 కిలోమీటర్ల విస్తీర్ణం లో 150 హెచ్‌పీ సామర్థ్యం గల 5పంపింగ్ స్టేషన్ ద్వారా నిమిషానికి 3,600 లీటర్లు కృష్ణానదీలోకి పంపిస్తున్నారు.

PRAGATHI ARTS AND SCIENCE COLLEGE
(Affiliated to Palamuru University) Code - 3032.
Achampet, Nagarkurnool Dist., Cell No: 8555949779, 8374833541
WANTED PRINCIPAL & LECTURERS
Application are invited from the qualified candidates for the following
Subjects: **Telugu, English, Botony, Zoology, Physics, Chemistry, Mathematics, Computer Science, Commerce, History Economics, Poli-Science & Public Adminstration.**
Qualification : P.G. in the concerned subject with minimum 55% of marks from any recognised University. Apply on or before : 02-04-2025
Sd/- Correspondent

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్
కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18–28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నేడు విద్యార్థులకు ట్వినింగ్ ప్రోగ్రాం

కోడేరు, మార్చి 26: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠ శాలలో 27న ట్వినింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో భాస్కర్‌శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్య క్రమానికి మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఐదోతరగతి విద్యార్థులను మాత్రమే తీసుకురావాలని హెచ్‌ఎం కోరారు.

సంత వేలంలో రూ. 3.52లక్ష ఆదాయం

చారకొండ, మార్చి 26: మండల కేంద్రంలో ప్రతి శని వారం నిర్వ హించే మేకల, గొర్రెల సంతకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో వేలంపాటను ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన వేలం పాటలో చింతపల్లి సత్యం రూ. 3.52లక్షలకు వేలంలో దక్కిం చుకున్నాడు. ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి గణేశ్ ఉన్నారు.

కల్వకుర్తి తైబజార్ రూ.25లక్షలు

కల్వకుర్తి, మార్చి 26: 2025–26 సంవత్సరానికి కల్వకుర్తి తైబజార్‌కు బుధవారం మున్సిపల్‌లో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన నిర్వహించారు. వేలం పాటలో ఏడు మంది టెండర్‌దారులు పాల్గొనగా శ్రీనివాస్‌గౌడ్ రూ.25 లక్షల 3వేలకు తైబజార్ దక్కించుకున్నారు.

నవోదయకు విద్యార్థిని ఎంపిక

కల్వకుర్తి, మార్చి 26: కల్వకుర్తి పట్టణంలో నోవాయిస్ పాఠశాలలో ఐదోతరగతి చదువుకుంటున్న విద్యార్థిని అక్షిత నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాం డెంట్ పావనీ, ప్రిన్సిపాల్ విక్రం తెలిపారు. నవోదయ పాఠ శాలకు ఎంపికైనా విద్యార్థిని పాఠశాల యజమాన్యం అభి నందించారు.

ఘనంగా వనమహోత్సవం

వెల్దండ, మార్చి 26: మండలంలోని కొట్ర, బొల్లంపల్లి, అంతిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ప్రజలు వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లకింద వంట వార్పు చేసుకున్నారు. అనంతరం వనదేవ తలకు నైవేద్యం పెట్టి సంహపంక్తి భోజనాలు చేశారు. కార్య క్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, మహి ళలు ఉన్నారు.

అప్పాజిపల్లి రైతుకు ప్రకృతి రత్న అవార్డు

తిమ్మా జీపేట, మార్చి 26: మండలంలోని అప్పాజిపల్లికి చెందిన రైతు మండ్ల కుర్మయ్యకు పకృతి రత్న అవార్డు ల భించింది. గ్రామంలో తన పొలంలో గో ఆధారిత వ్యవసా యం చేసే ఆయనకు మంగ ళవారం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీ ఆర్ జిల్లా పెనుగం చిప్రోలులో అవార్డును అంద జేశారు. సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ సంస్థ ఆధ్వర్యం లో రెండు రాష్ట్రాలలో 108 మంది రైతులను ఎంపిక చేసి ఉగాది అవార్డులను అందజేశారు. అప్పాజిపల్లిలో గో ఆధా రంగా సాగు చేస్తున్న కుర్మయ్యను గుర్తించి సంస్థ చైర్మన్ దేవ దత్, సంస్థ ప్రతినిధులు ఆయనకు మెమొంటో, ప్రశం సాపత్రాన్ని అందజేశారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

తిమ్మా జీపేట, మార్చి 26: మండలంలో మహిళ రైతుల కోసం సబ్సిడీపై వ్యవ సాయ పనిముట్లు అందుబాటులో ఉ న్నట్లు మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ ఒక ప్ర కటనలో తెలిపారు. ఎస్‌ఎంఏఎం పథకం ద్వారా 50శాతం సబ్సిడీపై బ్యాటరి స్ప్రేయర్లు –5, పవర్ స్ప్రేయర్లు –5, రోటో వేటర్లు –2, కల్టి వేటర్లు –3 మొత్తం 15మండలానికి వచ్చినట్లు తెలిపారు. భూమి ఉన్న మహిళ రైతులకు వీటిని ఇస్తామని, వారు తమ ఆధార్, భూమిపాస్ పుస్తకం దర ఖాస్తుకు జతపరిచి వెంటనే సంబం ధిత ఏఈవోలకు అంద జేయాలని కోరారు.

నేటి నుంచి గర్భా లయ సర్వ దర్శనాలు రద్దు

శ్రీశైలం, మార్చి 26: శ్రీశైల మహా క్షేత్రానికి కన్నడ భక్తు ల తాకిడి పెరు గుతోంది. ఉగాది మహోత్సవాలలో మల్లన్న ను దర్శిం చుకు నే దుకు వందల కిలోమీటర్ల దూర ప్రాం తాల నుంచి కాలినడకన శ్రీశైల క్షేత్రానికి చేరుకుని మొక్కు లు తీర్చు కోవడం ఆనవాయితీ. నేటి నుంచి రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నం దున స్వామివారి సర్వ దర్శనాలు పూర్తిగా నిలు పుదల చేసి భక్తులందరికీ అలంకార దర్శనం మాత్రమే కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. దర్శనానికి వచ్చే యాత్రికులు దేవస్థానం అధికారులు సిబ్బంది తోపాటు పోలీసు, సెక్యూ రిటీ, శివసేవకులకు సహకరించాలని కోరారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, మార్చి 26: నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇంది రమ్మ నమూన ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. పేదల అభ్యు న్నతి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు అన్ని రకాల వ్యవ సాయ పని ముట్లు సబ్సిడీతో అంద జేస్తా మన్నారు. బాలాజీసింగ్, భూపతిరెడ్డి, వెంకటయ్య, సంజీ వ్‌కుమార్, మోతిలాల్, రాజశేఖర్, రషీద్, ఎర్రశ్రీను, నారా యణ, పుల్లయ్య ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

చార కొండ, మార్చి 26: ఏప్రిల్ 5నుంచి కొనసాగనున్న సిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పి ంచాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధ వారం మండలంలోని స్థానిక ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాటుపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వ హి చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునిత, ఎంపీడీవో ఇసా క్‌హుస్సేన్, డీఎస్పీ వెంక టేశ్వర్లు, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సై శంషొద్దీన్, వివిధ శాఖల ఏఈలు జానికి రాంనాయక్, ఆర్టీసీ డీఎం సుభాషిణి పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీలో పొరపాట్లు ఉండొద్దు

వెల్దండలో మాట్లాడుతున్న తాసీల్దార్ కార్తీక్‌కుమార్

పెద్దకొత్తపల్లిలో మాట్లాడుతున్న తాసీల్దార్

వెల్దండ, మార్చి 26: వచ్చేనెల నుంచి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయనుందని తాసీల్దార్ కార్తీ క్‌కుమార్ తెలి పారు. బుధవారం తాసీల్దార్ కార్యాలయంలో 33మం ది రేషన్ డీలర్లతో తాసీల్దార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి పొరపాట్లు లే కుండా జా గ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం ఇవ్వాలని, దొడ్డుబియ్యం ఇచ్చినట్లు తెలిస్తే చర్యలు తప్పవ న్నారు. కార్యక్రమంలో డీటీ కిరణ్‌కుమార్, అధ్యక్షుడు జంగయ్య డీలర్లు ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 26: మండల కేంద్రంలోని తాసీల్దా ర్ కార్యాలయంలో తాసీల్దార్ జేకే మోహన్ మండల రేషన్ డీలర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు.. ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ రమేశ్ నాయక్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మార్చి26: మండలంలోని రేషన్‌డీలర్ల తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని తాసీల్దార్ ప్రమీ ల సూచించారు. బుధవారం తాసీల్దార్ కార్యాలయంలో రేషన్‌డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా ఏప్రిల్ మాసంలో నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీటీ పరుశురాం, ఆర్‌ఐ బాల్‌రాం,రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడు కుమా రస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో తనిఖీలు

వెల్దండ, మార్చి 26: మండల వ్యాప్తంగా రేషన్ షాపుల్లో సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేప ట్టారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని రేషన్ షాపు–1, 2,3,4లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ దీపిక తనిఖీలు చేశారు. ప్రస్తుతం నిల్వ ఉన్న బియ్యా, ఈ పాస్ మిషన్‌లో ఉన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. సన్నబియ్యం పంపిణీ నేపథ్యంలో దొడ్డు బియ్యం నిల్వలను గుర్తించేందుకు తనిఖీ చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జంగయ్య తదిత రులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలి

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నాగర్‌క ర్నూల్ రూరల్, మార్చి 26: వీవో ఏలు తమ డిమాండ్ల సాధన కోసం మంగ ళవారం చలో హైదరా బాద్ చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించి నిర్బంధించడం సరికాదని రాష్ట్ర అధ్య క్షుడు రా జకుమార్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు తమ పార్టీ అధికా రంలోకి వస్తే వీవో ఏలకు రూ. 20వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. బుధవారం సీఐటీయూ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వ తాలు, ఆర్.శ్రీనివాస్, పొదిల రామయ్య, అశోక్, వెంక టయ్య, మల్లేశ్, సునీత, శశిరేఖ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

నాగర్‌క ర్నూల్ రూరల్, మార్చి 26: శ్రీ హేమంత్ న్యూరో దవాఖాన ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్ష చేప ట్టిన ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దవాఖాన యాజమాన్యం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని అన్నారు. ముఖ్యంగా పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర మైన ఉపవాస దీక్షను చేపట్టడం ద్వారా ఆరోగ్యం, క్రమ శిక్షణ మెరు గుపడు తుందన్నారు. కార్యక్రమంలో ఇమామ్ ఇర్షాద్ ఆలం, మహమ్మద్ రఫీయోద్దీన్, మహ మ్మద్ అబ్దుల్ ఆలీమ్, డాక్టర్ చంద్రపాల్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలతో దీక్షను విరమింపజేస్తున్న డాక్టర్ హేమంత్

భీమా కాల్వలో పడి వ్యక్తి మృతి

కోడేరు, మార్చి 26: భీమా కాల్వలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఎత్తంలో బుధవారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు, ఏఎస్సై ఖయ్యూం తెలిపిన వివరాలిలా.. గ్రామానికి చెందిన దాసు (50) ఎత్తం గ్రామ శివారులోని భీమా కాల్వలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమా దవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఏఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి మృత దేహాన్ని బైటికి తీయించారు. అనంతరం పోస్టు మార్టం నిమిత్తం కొల్లాపూర్‌కు తరలించి కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

అడవి జంతువు దాడిలో లేగదూడ మృతి

వంగూరు, మార్చి 26: మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన రైతు మూడావత్ గోపాల్‌కు చెందిన లేగదూడను మంగళవారం అర్ధరాత్రి అడవి జంతువు దాడి చేసి చంపిందని రైతు బుధవారం వాపోయారు. వ్యవసాయ పొలంలో కట్టేసిన ఆవులను ఉదయం వెళ్లి చూసే సరికి లేగదూడపై దాడి చేసి చంపినట్లు తెలిపారు. గతరెండు నెలల కింద తిప్పారెడ్డిపల్లి, కోనేటిపూర్, తిరుమలగిరి ప్రాం తంలో అడవి జంతువు తిరిగి పలు ఆవులపై దాడికి పాల్ప డినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఫారెస్టు అధికారులు అడవి జంతువుపై నిర్ధారణ చేసి రైతులకు ధైర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి: కేసున మోదు

ఉప్పునుంతల, మార్చి 26: మండలానికి చెందిన బొల్లె శాంతమ్మ (75) మంగళవారం అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సా యంత్రం ఇంటి వద్ద స్పృహతప్పి పడపోగా చుట్టు పక్కలవా రు చూసి కుమారుడు వెంకటయ్యకు సమాచారమిచ్చారు. వెంటనే చికిత్స నిమిత్తి దవాఖానకు తీసుకుపోగా పరిస్థితి విషమించడంతో అచ్చంపేటకు తీసుకెళ్తుండగా మృతిచెందిం ది. కుమారుడు ఫిర్యాదు చేయడంతో బుధవారం కేసున మోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

కల్వకుర్తి రూరల్, మార్చి26: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి బుధవారం పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామున మండలంలోని తోటపల్లి నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు: ఇద్దరిపై కేసు నమోదు

కల్వకుర్తి/ చారకొండ, మార్చి 26: కల్వకుర్తి ఎక్సైజ్, మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం చారకొండ మండలం గోకారం, చారకొండ, రా మాపురం గ్రామాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించా రు. దాడులలో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, గోకారం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలపై కేసునమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి చెప్పారు. దాడులలో సీఐ వెంకట్‌రెడ్డితో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై కృష్ణ, సిబ్బంది నర్సింహ, రుక్యా, రఘు, నార్యా, పరమేశ్, భీమమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు

కవితను కలిసిన బీఆర్‌ఎస్ నాయకుడు

కొల్లాపూర్ రూరల్, మార్చి 26: బీసీ రిజర్వేషన్ బిల్లు 42శాతం పెంపునకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత విశిష్ట కృషి చేసినందుకు గాను బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత ఇంటికి వెళ్లిన పట్టణ మాజీ ఉప సర్పంచ్ ఆర్. చంద్రశేఖర్‌చారి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఎల్లప్పుడు తన మద్దతు ఉంటుదని ఆమె హామీ ఇచ్చినట్లు చంద్రశేఖర్ చారి తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, మార్చి 26: పట్ట ణంలోని శివాలయం వీధికి చెందిన శివకుమార్ కుటుంబానికి బుధవారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయం అందిం చారు. శివకుమార్ అనారోగ్యంతో మృతి చెందగా సదరు కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుంటడంతో విషయం తెలుసుకున్న సభ్యులు బాధిత కుటుం బాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో చంద్రకాం త్ రెడ్డి, ఉపాధ్య క్షుడు జగన్‌గౌడ్, అంజిగౌడ్ పాల్గొన్నారు.

16 నెలలు గడిచినా పింఛన్ పెంచలే

అచ్చం పేటటౌన్, మార్చి 26:16 నెలలు గడి చిన పింఛన్ పెంచలేదని దివ్యాంగుల పోరాటసమితి రాష్ట్ర అధ్య క్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. బుధవారం అచ్చంపేట పట్ట ణంలో ఏర్పాటుచేసి శి సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రతి జిల్లాలో మహిళ కమిటీలను ఏర్పాటుచేసి దివ్యాంగ మహి ళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయా లన్నారు. దివ్యాంగులకు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి 16నెలలు గడిచిన పింఛన్ పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్య క్షురాలు నర్రా తిరుపతమ్మ, నరేందర్, కాశిరెడ్డి చైతన్య రెడ్డి, పద్మ, ఇన్‌చార్జి నాగమ్మ, శ్రీనివాసులు, కృష్ణంరాజు, శంకర్ లక్ష్మి నారాయణ, పద్మ, రాజేశ్వరి, చెన్నమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

విద్యార్థులకు నగదు అందజేస్తున్న దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 26: ప్రభుత్వ పాఠశా లలో చదివే నిరుపేద విద్యార్థులకు దాత సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సీఎల్‌ఆర్ విద్యా సంస్థ సభ్యులు దామో దర్‌రెడ్డి అందిస్తున్న నగదు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ కర స్పాం డెంట్ రాజమహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తెలకపల్లిలో జెడ్పీ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు మూడు నెలలకు సంబం ధి చిన నగదు పుర స్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లోని మెరిట్ విద్యార్థులకు రూ. 56వేల నగ దును అందజే సినట్లు తెలిపారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వి ని యోగం చేసుకుని, భవిష్యత్‌లో ఎదగాలన్నారు. కార్యక్ర మంలో హెచ్‌ఎం పద్మల తారెడ్డి, ఉపాధ్యా యులు ఆనంద్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి సేవా సంస్థ ఆధ్వర్యంలో అంబలి దానం

కొల్లాపూర్ రూరల్, మార్చి 26: పట్టణంలోని లక్ష్మి సేవా సంస్థ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజశేఖర్ గౌడ్, రా జేశ్, మతిన్ అహ్మద్, కట్ట శ్రీనివాస్ బుధవారం పట్టణ ప్రజలకు అంబలి దానం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభు త్వంలో వివిధ గ్రామాల్లో తాగునీటి, పంటలకు సా గునీరు, కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడు తున్న ప్రభుత్వం ప్రజల సమస్యలు గాలికి వది లేసిందని విమర్శించారు. కాం గ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభు త్వాని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయ కులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా చంద్రకల్ వాసి

పెద్దకొత్తపల్లి, మార్చి 26: తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్య క్షుడిగా మండలంలోని చంద్రకల్‌కు చెందిన శ్రీనివా సులు ఎన్నికవడంపై బుధవారం సీపీఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాసులు మాట్లాడుతూ.. రైతు సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహి స్తానని పేర్కొన్నారు. రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

వాల్మీకి బోయ మండల కమిటీ ఎన్నిక

లింగాల, మార్చి 26: మండలంలోని కొత్తకుంటపల్లిలో వాల్మీకి బోయ మండల కమిటీని బుధవారం ఎన్నుకు న్నారు. మండల కమిటీ అధ్య క్షుడిగా బక్కయ్య, ఉపాధ్యక్షు డిగా రాముడు, ప్రధాన కార్యదర్శిగా శంకర్, కార్యదర్శిగా మల్లేశ్, కోశాధికారిగా చంద్రయ్య, జనరల్ సెక్రట రీలుగా శంకర్, స్వామి, ముఖ్య సల హాదారులుగా శ్రీశైలం, శ్రీను, వెంకటేశ్, మహేశ్, మల్లే శ్ ఏన్నుకున్నారు. వారు మాట్లా డుతూ.. వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నీటి పొదుపుపై అవగాహన

కొల్లాపూర్ రూరల్, మార్చి 26: పాలమూరు యూ నివర్సిటీ పీజీ సెంటర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వాటర్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ శరీరానికి నీటి యొక్క ఉపయోగం, నీరు, పొదుపు, పద్ధతులు, నీటి కాలు ష్యం, నిరోధన అనే పలు అంశాలపై విద్యార్థులకు వివరిం చారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.సంతోశ్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

కొల్లాపూర్, మార్చి 26: మండలంలోని పలు విద్యాసం స్థలను ఎంఈవో ఇమ్మాను యేలు బుధవారం తనిఖీ చేశా రు. వాణి పాఠశాల హెచ్‌ఎం శోభరాణి, ఎల్‌ఎఫ్‌ఎల్‌ఎం ఈశ్వరయ్యతో కలిసి ఎస్సీ, బీసీ గురుకులాలను, రాజ వీ ధిలోని పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని రికార్డులను పరిశీ లించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్య మైన భోజనం అందించాలన్నారు.


పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో